వార్తా ప్రభ
హైదరాబాద్

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరత్ చర్చలు జరపాలని వామపక్షాల సదస్సు







**హైదరాబాద్ మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**"కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలి, ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి" అని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సదస్సు వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ బషీర్ దేశోద్ధారక భవన్ జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ రాష్ట్ర సదస్సులో సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యం, జస్టిస్ బి.చంద్ర కుమార్, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ ఎం ఏల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.జి.రాంచందర్, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఆర్ ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి ఎ.జానకిరాములు, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజా రమేష్ , ఎస్ (కమ్యూనిస్టు) రాష్ట్ర కార్యదర్శిసి సిహెచ్.మురహరి, పార్వర్డ్ బ్లాక్ నాయకులు ప్రసాద్, సిపిఐ న్యూడెమోక్రసీ నాయకులు విశ్వనాథ్, అరుణోదయ నాయకురాలు విమలక్క ప్రసంగించారు. కగార్ ఆపరేషన్ పేరుతో రాజ్యాంగానికి విరుద్దంగా కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మానవ సంహారాన్ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో బేషరత్ చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. మావోయిస్టులు శాంతి చర్చలు ప్రతిపాదించడం, ఆ తర్వాత వారు ఒక్క దాడికి పాల్పడిన ఘటన కూడా లేదన్నారు. రాజ్యాంగబద్దంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం తక్షణమే వారిని శాంతి చర్చలకు పిలవాల్సిందిపోయి అందుకు పూర్తి విరుద్దంగా 25 వేల మంది కేంద్ర సాయుధ బలగాలతో కర్రెగుట్టలను అష్ట దిగ్బందనం చేసి ఆదివాసీల హననానాకి వ్యూహా రచనలు చేయడం దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మనుషులను చంపే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎవరిచ్చారు : కూనంనేని సాంబశివరావు.** ఈ దేశ పౌరులైన మావోయిస్టులను తేదీ, సమయం నిర్ధేశించి మరీ సంహరిస్తామని ప్రకటించే హక్కు కేంద్ర హెూంమంత్రి అమిత్ ఎవరిచ్చారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రజలు ఎవరైనా తప్పు చేస్తే వారిని రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన చట్టాల ప్రకారం శిక్షించాలే తప్ప కాల్చి చంపే అధికారం ఏ ఒక్కరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యల ద్వారా ప్రజలకు ఏమి చెప్పాలకుంటున్నదని నిదీశారు. గతంలో రాజీవ్ అత్యంత దారుణంగా చంపిన వారికే క్షేమాభిక్ష పెట్టాలని ఆయన కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంక గాంధీ మానత్వంతో కోరారని సాంబశివరావు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం అత్యంత దుర్మార్గంగా మావోయిస్టులను చంపుతోందని, అసలు వారి ఎజెండా ప్రశ్నించే వారిని చంపడమేనా సమాధానం చెప్పాలన్నారు. ఈ దేశ ప్రజల హితం కోరే కమ్యూనిస్టుల ప్రతి ప్రకటన కోట్లాది మంది ప్రజలను కదిలిస్తుందని, ఆలోచింపజేస్తుందని, అందుకే ఈ భావాజాలమంటే పాలకులకు భయమని ఆయన పేర్కొన్నారు. దేశ పరిస్థితులు పూర్తిగా విభిన్నమైనవని, ఇది శాంతి, సామరస్యాన్ని కోరుకునే దేశమని, అందుకు అనుగుణంగా వచ్చిన రాజ్యాంగం ప్రకారమే ప్రజాస్వామ్యం ఏర్పడిందన్నారు. ఇతర దేశాలతో యుద్ధం జరిగే క్రమంలో కూడా యుద్ధనీతి అనేది ఒకటి ఉంటుందని, కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దేశ పౌరులపైనే యుద్ధం ప్రకటించి వారిని అత్యంత దారుణంగా వేటాడి వెంటాడి కాల్చి చంపే హక్కు వారికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ ఘటనలను న్యాయస్థానాలు సుమోటాగా స్వీకరించి న్యాయ విచారణ చేపట్టాలని కోరారు. గతంలో హిట్లర్, ముసోలీని సైతం తామే శాశ్వతంగా ఉంటామని ఇలాగే విర్రవీగి కాలగర్భంలో కలిసిపోయారని గుర్తు చేశారు. ఇప్పుడు బిజెపి పాలకులు తామే శాశ్వతమని అనుకుంటున్నారని, అయితే ప్రజాస్వామ్యంలో ప్రజలు, చట్టాలు మాత్రమే శాశ్వతమని, అవే శక్తివంతమని ఈ ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు. మావోయిస్టులు అనుసరిస్తున్న రాజకీయ పంథాకు ఇది సరైన సమయం గాని, ప్రస్తుతం దేశంలో ఆలాంటి పరిస్థితులు లేవని, దీనిని వారు కూడా ఆలోచించాలని కోరారు. అసలు ఎర్రజెండాలన్నీ కలిసి ఒకే జెండా ఏర్పడితే ఆనాటి రాజ్యం మనదేనని, మనమంతా కోరుకుంటున్న సమసమాజం ఏర్పడుతుందని సాంబశివరావు అన్నారు.

**నిరంకుశ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విశాల వేదిక : ఎంఎల్ సి సత్యం** ప్రజాస్వామిక దేశంలో మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వామపక్షాలు ఏకతాటిపైకి రావడం చారిత్రాత్మక ఘట్టమని సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యం అన్నారు. మావోయిస్టుల రాజకీయ పంథాపై అన్ని పార్టీలకు విభిన్నాభిప్రాయాలు ఉండోచ్చని, కానీ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన హెూంమంత్రే మావోయిస్టులను ఏరివేస్తామని, సమయాన్ని, సంవత్సరాన్ని నిర్ణయించి అప్రజాస్వామికంగా కగార్ ఆపరేషన్ కొనసాగించడం గర్హనీయమన్నారు. దేశంలో అనేక సందర్భాలలో శాంతి చర్చలు జరిగాయని, ఇతర దేశాలలో వేర్పాటు ఉద్యమం సమయంలోనూ చర్చలు జరిగాయి, కానీ దేశంలో మావోయిస్టులనే కాకుండా ప్రజాస్వామికవాదులను, నక్సలైట్ల పేరుతో ఆదివాసీలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంకుశ బిజెపి ప్రభుత్వం పెద్దఎత్తున దమన కాండను కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్కౌంటర్ పేరుతో ఒక్కసారిగా పదుల సంఖ్యలో మావోయిస్టులను చంపేయడం, వారి చుట్టూ పోలీసులు నృత్యాలు చేయడం చూస్తుంటే ఇది ప్రజాస్వామిక దేశామేనా అనే ఆవేదన కలుగుతోందన్నారు. ఇలాంటి ఘటనలను ఖండిస్తూ వామపక్షాలే కాకుండా కలిసివచ్చే అన్ని శక్తులతో విశాల వేదిక ఏర్పాటు చేసుకుని కేంద్ర ప్రభుత్వ విధానాలపై అవిశ్రాంత ఉద్యమం కొనసాగించాలని సత్యం పేర్కొన్నారు.

# ఎం ఐ జి వాసులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తా

**-పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు హామీ**



**శేరిలింగంపల్లి,మే 2 (వార్తాప్రభ):**భారతీయ జనతా పార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు,శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు తోపుకొండ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిహెచ్ఎల్ ఎంఐజి కాలనీ వాసులతో కలిసి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ని కలిసి బీహెచ్ఈఎల్ నిర్మించతలపెట్టిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని యాజమాన్యంతో మాట్లాడి అట్టి నిర్మాణాన్ని నిలిపివేసి అందరికీ ఆమోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని ఎంపీ కి విన్నవించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రఘునందన్ రావు నేను బిహెచ్ఎల్ సందర్శించి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని తప్పకుండా ఎంఐజి వాసులకు న్యాయం జరిగే విధంగా మాట్లాడుతానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నారాయణరావు,జనార్దన్ రెడ్డి,రాములు, పెంటయ్య గౌడ్,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సువర్ణ కిరీట మహెూత్సవం.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ**





**శేరిలింగంపల్లి,మే 2 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ అలివేలు మంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము లో శ్రీ శ్రీ శ్రీ అలివేలు మంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సువర్ణ కిరీటి ధారణ మహెూత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సువర్ణ కిరీటి ధారణ మహెూత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని,స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుందని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి మైత్రి నగర్ దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ సుబ్రమన్యేశ్వర రావు,జనరల్ సెక్రెటరీ భక్తవచ్చల రెడ్డి, ట్రెజరర్ రామకృష్ణ ,వైస్ ప్రెసిడెంట్స్ భిక్షపతి,మధుసూదన్ రెడ్డి, రామారావు,శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు పూర్ణ నంద,శరత్,సురేష్,ఆర్గనైజింగ్ సెక్రెటరీలు నాగ రమేష్,సుధాకర్ రావు,చంద్రశేఖర్ చీఫ్ అడ్వైజర్లు బిజ్జమ్ వెంకటేశ్వర రెడ్డి,కంది వెంకటేశ్వర రెడ్డి,చెన్న రెడ్డి, మోహన్ రావు,రామ లక్ష్మణరావు, కన్నగాళ్ళ శ్రీనివాసరావు,సత్యనారాయణ రెడ్డి,సంజీవయ్య,సుబ్బారావు, వెంక రాఘవయ్య మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నింగి నేల ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి స్మారక అవార్డు ప్రధానోత్సవం

- తెలంగాణ వేగుచుక్క శ్రీకాంతా చారి : ఎమ్మెల్సీ మధుసూదనాచారి
- 90 మంది ఉద్యమకారులకు అవార్డుల ప్రధానం
- శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ కు సన్మానం












**కుత్బుల్లాపూర్ మే, 2 (వార్తాప్రభ) :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాన్ని సైతం అగ్నికి ఆహుతి చేసి తెలంగాణ ఉద్యమానికి అగ్గిరాజేసిన తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి అని, అతని త్యాగం వెలకట్టలేనిదని అతని త్యాగ ఫలితమే నేడు మన తెలంగాణ అని శాసనమండలి సభ్యులు మధుసూదనాచారి అన్నారు. మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, తెలంగాణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక వహించిన విశ్వకర్మ ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి అతడు మా జాతి రత్నం అని కొనియాడారు, ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నింగి నేల మేము సైతం సభ్యులను ఆయన పేరుపేరునా అభినందించారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ శ్రీకాంత్ చారి పేరున ఏదైనా ఒక స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంత గొప్ప కార్యం హైదరాబాదులోనే కాకుండా దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగేలా చూస్తానని ఆయన మాట ఇచ్చారు, శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకాంతాచారి కి మా కుటుంబానికి చేసింది చాలా తక్కువ అని హైదరాబాదులో ఎల్బీనగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న హాస్పిటల్ కు శ్రీకాంత్ చారి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, విశ్వకర్మ మను మయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మలది ప్రముఖ పాత్ర అని శ్రీకాంతాచారి మారోజు వీరన్న తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమ ఉస్మానియా యూనివర్సిటీ ముద్దుబిడ్డ దరువు అంజన్న లాంటివాళ్ళు ఎందరో తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపారని అన్నారు, నింగి నేల మేము సైతం సలహాదారులు ఉద్యమ నేత దరువు అంజన్న మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం శ్రీకాంతాచారి జయంతి, వర్ధంతులను అధికారికంగా జరపాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ సందర్భంగా తెలంగాణ నలుమూలల నుండి విచ్చేసిన తెలంగాణ ఉద్యమంలో విరోచితమైన పోరాటపటిమ చూపి జైలు పాలై కేసులు పెట్టుకొని ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదరణకు నోసుకోలేని అసలు సిసలైన ఉద్యమకారులను నింగి నేల మేము సైతం శ్రీకాంతా చారి మెమోరియల్ అవార్డును 90 మంది ఉద్యమకారులకు ఇచ్చి ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో రాళ్ల బండి విష్ణు పుల్లోజు అశోక్ చారి వీరాచారి సంగీత దర్శకులు విష్ణు కిషోర్ సినిమా హీరో రఫీ రోషం బాలు , గుండ్రాతి శారద నింగి నేల మేము సైతం గౌరవ అధ్యక్షులు యాదగిరి ప్రసన్న కుమారస్వామి రోహిణి అనురాధ గౌడ్ శివారెడ్డి ఇందిరా సతీష్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కళాకారులు పాడిన పాటలు సభను కంటతడి పెట్టించాయి.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ స్థలాన్ని కాపాడాలని కొలను హనుమంత్ రెడ్డికి వినతి



**కుత్బుల్లాపూర్, మే 2 (వార్తాప్రభ) :** బాచుపల్లి సర్వే నెంబర్ 186లో డబుల్ బెడ్ రూమ్ సముదాయాల వద్ద కొలువైన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి స్థలం కేటాయించాలని ఆలయ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ల సముదాయం వద్ద సుమారు 80 ఏళ్లుగా అక్కడ అమ్మవారి ఆలయం ఉండేదని, గ్రామస్తులు అప్పటినుండి అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారని హనుమంత్ రెడ్డికి తెలిపారు. ఇటీవల అక్కడ నూతనంగా నిర్మిస్తున్న కళాశాల యాజమాన్యం వారు రేణుక ఎల్లమ్మ ఆలయానికి సంబంధించిన స్థలాన్ని వారి అధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. రేణుక ఎల్లమ్మ ఆలయానికి సంబంధించిన స్థలాన్ని కాపాడాలని ఆలయ కమిటీ సభ్యులు కొలను హనుమంత రెడ్డిని కోరారు. అనంతరం కొలన్ హనుమంత్ రెడ్డి స్పందించి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్పత్తిలో లక్ష్యసాధన దిశగా సాగుతాం!!

- సిఎస్ఆర్ నిధులతో రోడ్లు, అభివృద్ధి పనులు
- ఎండాకాలంలో నీటి సమస్యను దరి చేరనివ్వం
- త్వరలోనే క్యాథ్ ల్యాబ్ సేవలు అందుబాటులోకి
- ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్




**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 2 (వార్తాప్రభ ప్రతినిధి)**బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యసాధన దిశగా సాగుతాం అని సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మీడియా సమావేశంలో గత నెల ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను అలాగే ఇతర సంబంధిత అంశాలను క్లుప్తంగా వివరించారు లలిత్ కుమార్. సుమారు ఐదు కోట్ల రూపాయల సిఎస్సార్ నిధులతో సెక్టార్ వన్, సెక్టార్ 2 ప్రాంతాలలో బీటీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో సింగరేణి స్కూల్ రికార్డు సృష్టించినది అని సంతోషం వ్యక్తం చేశారు. ఎండాకాలంలో సింగరేణి కాలనీలకు నీటి సమస్యను దరి చేరనివ్వం అని తెలిపారు. త్వరలోనే క్యాథ్ ల్యాబ్ సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ మీడియా సమావేశంలో ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డివి రావు, ఏ.సి.ఎం.ఓ. డాక్టర్ అంబిక, అధికారులు ఆంజనేయులు కిరణ్ బాబు, వరప్రసాద్, జితేందర్ సింగ్, భీమా, రవీందర్ రెడ్డి, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశమంతా కుల గణన!!

- ప్రధాని మోడీ సాహసోపేతమైన నిర్ణయం
- 'క్యాస్ట్ సెన్సెస్'తో సామాజిక ఐక్యత
- రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 2 (వార్తాప్రభ ప్రతినిధి)**రాబోయే జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చాలనే మోడీ ప్రభుత్వం తీసుకున్న 'చారిత్రక నిర్ణయం'ను రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి ప్రశంసించారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..... దేశమంతా కులగణన ప్రధాని మోడీ సాహసోపేతమైన నిర్ణయం అని అన్నారు. 'క్యాస్ట్ సెన్సెస్'తో సామాజిక ఐక్యత దేశంలో బలపడుతుంది అని హర్షం వ్యక్తం చేశారు. తద్వారా దేశ సామాజిక ఆర్థిక నిర్మాణం పటిలం అవుతుంది అని దేశం మరింత అభివృద్ధి పథంలోకి ముందడుగు వేస్తుంది అని అన్నారు. దేశంలో కులగణనకు కాంగ్రెస్, వామపక్షాలు తొలినుంచి వ్యతిరేకము అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోల్కొండ బోనాలకు డేట్ ఫిక్స్.. ఎప్పటినుంచంటే..

**- షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు**

**హైదరాబాద్: మే 2 (వార్తాప్రభ ప్రతినిధి)**నగరంలో నిర్వహించే బోనాల సంబరాల షెడ్యూల్‌ను దేవాదాయశాఖ అధికారులు విడుదల చేశారు. చారిత్రక గోల్కొండ బోనాలతో పాటు పాతబస్తీ లాల్‌దర్వాజా బోనాలు, సికింద్రాబాద్ బోనాల తేదీలను కూడా ప్రకటించారు. మరో రెండు నెలల్లో ఈ బోనాల సంబరాలు మొదలు కానున్నాయి. తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే పండుగల్లో బోనాలు ఒకటి.రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ తేదీలను పరిశీలిస్తే.. చారిత్రక గోల్కొండ కోట శ్రీజగదాంబిక అమ్మవారి బోనాలు జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీతో ముగుస్తాయి. ఇక సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు జూలై 13న, లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలు జూలై 20న జరగనున్నాయి. గతేడాది గోల్కొండ బోనాలలో 25 లక్షల మంది భక్తులు పాల్గొనగా, ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

**షెడ్యూల్ ఇదే..**జూన్ 26వ తేదీ గురువారం మొదటి బోనం, 29వ తేదీ ఆదివారం రెండవ బోనం, జూలై 3వ తేదీ గురువారం మూడవ బోనం, 6వ తేదీ ఆదివారం నాల్గవ బోనం, 10వ తేదీ గురువారం ఐదవ బోనం, 13వ తేదీ ఆదివారం ఆరవ బోనం, 17వ తేదీ గురువారం ఏడవ బోనం, 20వ తేదీ ఆదివారం 8వ బోనం, 24వ తేదీ గురువారం 9వ బోనం నిర్వహించనున్నారు.



# ఎడిటోరియల్

## పాక్ కు కొత్త స్ట్రోక్: మొన్న సర్జికల్ స్ట్రైక్.. ఇప్పుడు ఫైనాన్షియల్ స్ట్రైక్!

పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లో ఉన్న ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్ లపై నియంత్రణ రేఖను దాటి భారత సైన్యం "సర్జికల్ దాడులు" చేసిన సంగతి తెలిసిందే! ఈ ఘటన 2016 సెప్టెంబర్ 29న జరిగింది! ఉరి ఘటన జరిగినప్పటి నుంచి కసితో రగిలిపోయిన భారత ఆర్మీ.. 2016 సెప్టెంబర్ 28 రాత్రి పీఓకేలో నక్కిన ఉగ్రవాదులపై దాడికి దిగింది! అయితే ఇప్పుడు ఫైనాన్షియల్ స్ట్రైక్ మొదలుపెట్టింది!అవును.. నాడు ఉరి ఘటనకు ప్రతీకారంగా ఇండియన్ ఆర్మీ.. సర్జికల్ స్ట్రైక్ చేసిన సంగతి తెలిసిందే! ఈ నేపథ్యంలో తాజాగా పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో.. పాకిస్థాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు రెండు ఫైనాన్షియల్ స్ట్రైక్స్ ని ప్లాన్ చేస్తోందని అంటున్నారు. దీంతో.. ఏమిటనేది ఆసక్తిగా మారింది.ఇప్పటికే ఆర్థికమాద్యంతో కొట్టు మిట్టాడుతున్న పాక్ ను మరింతగా నలగగొట్టాలని భారత్ భావిస్తోంది. ఈ సమయంలో రెండు ఫైనాన్షియల్ స్ట్రైక్స్ ని ప్లాన్ చేస్తుందని తెలుస్తోంది. ఇందులో భాగంగా.. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్.ఏ.టీ.ఎఫ్) గ్రే లిస్టులోకి పాకిస్థాన్ ను తీసుకొచ్చేలా ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయి.ఈ క్రమంలోనే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐ.ఎం.ఎఫ్.) నుంచి పాకిస్థాన్ కు అందే 7 బిలియన్ డాలర్ల సహాయంపై ఆందోళనలు వ్యక్తం చేయనుంది. అదే జరిగితే... పాక్ ఇప్పట్లో తేరుకోనట్లే! కారణం... ఈ 7 బిలియన్ డాలర్ల ఐ.ఎం.ఎఫ్. సాయంపైనే పాకిస్థాన్ భవితవ్యం ఆధారపడి ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.వాస్తవానికి.. ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర కార్యకలాపాలకు నిధులు వెళ్లకుండా జీ-7 దేశాలు కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టాయి. అక్రమ మార్గాల్లో వచ్చే నగదు ఉగ్రవాదానికి ఊతం ఇస్తాయని.. చాలా వెనుక బడిన దేశాలు, అవినీతి పెరిగిపోయిన దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు వీటికి ఊతమిచ్చే విధంగా ఉంటాయని.. ఇలాంటి పనులను నిరోధించడానికి ఏఫ్.ఏ.టీ.ఎఫ్. ఏర్పాటు చేశారు.పారిస్ కేంద్రంగా జీ-7 దేశాలు, ఐరోపా కమిషన్ కలిసి 1989లో దీన్ని ప్రారంభించాయి. ఇది ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగం కాదు. అయితే ఈ జీ7 (కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, యూ.ఎస్.ఏ.) దేశాలు సంపన్నమైనవి కావడంతో ప్రపంచంలోని మిగిలిన దేశాలు ఈ నిబంధనలు అనుసరించాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో ఎఫ్.ఏ.టీ.ఎఫ్. అనుమానాస్పద దేశాల జాబితా (గ్రే లిస్టు) లో పాక్ ను ప్రవేశపెట్టేలా చేయాలనేది భారత్ తాజా ఫైనాన్షియల్ స్ట్రైక్ గా చెబుతున్నారు. అదే జరిగితే... పాకిస్థాన్ కు విదేశీ పెట్టుబడులు రావడంతో పాటు.. ఐ.ఎం.ఎఫ్. సంస్థ నుంచి వచ్చే రుణాలు కష్టతరం కానున్నాయి. దీంతో... పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక మాదిరి అయిపోతుంది!ఇక రెండో విషయనికొస్తే... ఇప్పటికే పాకిస్థాన్ లో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవని చెబుతున్నారు. బియ్యం, పాలు, గుడ్లు, చికెన్, కాయగూరలు, పండ్లు, పిండి మొదలైన నిత్యావసర వస్తువుల ధరలు గతంలో ఎన్నడూ లేని స్థాయిలో పెరిగిపోయాయని చెబుతున్నారు. మరోపక్క ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులను భారత్ ఆపనుందని తెలుస్తోంది.పాకిస్థాన్ తో వాణిజ్యాన్ని రద్దు చేసుకున్న అనంతరం తాజాగా టమోటాల ఎగుమతులను కర్ణాటకలోని రైతులు, వ్యాపారులు నిలిపేశారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాక్ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోబోతుందని చెబుతున్నారు. ఇది పాక్ పై భారత్ మార్కు ఫైనాన్షియల్ స్ట్రైక్ అని చెబుతున్నారు. ఐ.ఎం.ఎఫ్. రుణం కూడా ఆగితే... పాక్ పరిస్థితి వర్ణనాతీతమనే చెప్పాలి!

## ఏపీలో రేపటి నుంచి గ్రూపు 1 మెయిన్స్ పరీక్షలు

**13 పరీక్ష కేంద్రాలు...**
**4,496 మంది అభ్యర్థులు**




**అమరావతి:మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రారంభం కానున్నాయి. ఈనెల 3న తెలుగు, 4న ఇంగ్లిష్ అర్హత పరీక్షలు జరుగుతాయి. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు మెయిన్స్‌లో ప్రధాన పరీక్షలు జరుగుతాయి. విశాఖపట్నంలో 2, విజయవాడలో 6, తిరు పతిలో 3, అనంతపురంలో 2, పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఏపీపీఎస్సీ వివరించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు జరుగుతాయని,ఉదయం 8:30నుండి 9.45 గంటల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తా రని తెలిపింది.అభ్యర్థులు పరీక్ష కేంద్రం లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూ దదని సూచించింది,

## కోయిలమ్మ ప్రబోధం



ఎగిరెగిరి వచ్చింది
చెట్టుపై వాలింది
గొంతెత్తి కోయిలమ్మ
కమ్మగా కూసింది
రంగు చూడ నల్లన
గొంతేమో తీయన
ఆనందం నింపును
ఆలకిస్తే మనసున
పిల్లల పలుకుల్లా
కోయిలమ్మ రాగాలు
రంజింపజేయునోయ్!
విన్నవారి హృదయాలు
వద్దు వద్దు భేదము
అనైక్యతకు మార్గము
చెప్పింది కోయిలమ్మ
అమూల్యమైన సత్యము
ప్రతిభే కొలమానము
తెచ్చునది గౌరవము
రంగు కంటే గుణము
బహు శ్రేష్ఠం అన్నది
కోయిలమ్మ ప్రబోధము
అందరికి ఆమోదము
పాటిస్తే మాత్రము
కొండంత ప్రమోదము

**బాలబంధు డా.గద్వాల సోమన్న.**

# అమరావతి రాజధాని కలల సాకారాన్ని కళ్లారా చూద్దాం..రండి..... రా.. రండి

**47 వ.డివిజను లో బస్సుల్లో అమరావతి కి వెళ్లిన తెదేపా నాయకులు, కార్యకర్తలు**








**విజయవాడ పశ్చిమ మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆనాడు తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ని తెలుగోళ్లు మర్చిపోలేరు.ఆలాగే నేడు ప్రపంచ దేశాలు మన రాష్ట్రం వైపు తిరిగి చేసేలా అమరావతి రాజధాని నిర్మాణ కలల సాకారాన్ని కళ్ళారా చూడ్డానికి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47 వ,డివిజన్ పరిధిలోని తెదేపా నాయకులు కార్యకర్తలు శుక్రవారం బస్సుల్లో అమరావతి కి బయల్దేరి వెళ్ళారు.విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని ఆదేశాలతో పశ్చిమ నియోజకవర్గం 47 వ డివిజన్ నుండి నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మక్కెన భాస్కర్ ఆధ్వర్యంలో మన చిరకాల కల అమరావతి పునః ప్రారంభ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేయుచున్న మన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ శుక్రవారం కలరా హాస్పటల్ వద్ద నుండి అమరావతి పునప్రారంభవానికి వెళ్లడానికి డివిజన్ నుంచి భారీ ఎత్తున జనం బస్సులలో బయలుదేరుటకు జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమల్లెపు రాజు, నియోజవర్గం టిఎన్టిసి నాయకులు, కిలాడి కామేష్, నియోజవర్గం బీసీ సెల్ నాయకులు, కానుల్ల చంద్రశేఖర్, డివిజన్ నాయకులు,కంబాల దుర్గారావు,డివిజన్ బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# కిశోర వికాస్ వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోండి!

**పాడేరు సచివాలయం పరిధిలో గొల్లపల్లి అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమం**

**చేజర్ల మే 2 (వార్తాప్రభ)**మే 2 నుండి జూన్ 10వ తేది వరకు నిర్వహించే కిశోర వికాస్ వేసవి శిక్షణా శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ విధంగా కిశోర బాలికలకు అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ ఆత్మకూరు ప్రాజెక్టు సిడిపిఓ ఆదేశానుసారం చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ సురేఖ సలహాలు సూచనల మేరకు గొల్లపల్లి తిమ్మాయిపాలెం ఉలవపల్లి అంగన్వాడి టీచర్లు కలిసి పాడేరు సచివాలయం పరిధిలోని గొల్లపల్లి -1 అంగనవాడీ కేంద్రంలో శుక్రవారం శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 నుండి 14 సంవత్సరాలు 14 నుండి 18 సంవత్సరాల బాలికలను గ్రూపులుగా విభజించి వారానికి రెండు రోజులు వారికి బాల్యవివాహాలు ఆరోగ్యం ఆహారపు అలవాట్లు వ్యక్తిగత పరిశుభ్రత గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అలాగే బాలికల పరిరక్షణకు అందుబాటులో వున్న చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు.ఈ




కార్యక్రమంలో మహిళా పోలీస్ ఆయేషా అంగన్వాడీ టీచర్లు పి.పద్మ బి.విజయకుమారి షాహినా బాను తిరుపతమ్మ పోలమ్మ కిశోరి బాలికలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి స్వాగతం పలికిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

- భావితరాల భవిష్యత్తు అమరావతి రాజధాని
- డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఆంధ్రుల కలల రాజధానికి మళ్లీ జీవం

**విజయవాడ పశ్చిమ మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకి శంకుస్థాపన చేసేందుకు శుక్రవారం విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఘన స్వాగతం పలికారు. కేరళ లోని తిరువనంతపురం నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రాయానికి పీఎం మోదీ చేరుకున్నారు.అమరావతి రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు పీఎం నరేంద్రమోదీకి ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అమరావతి రాజధాని భావితరాల భవిష్యత్తుగా తయారు కానుందని ఒక ప్రకటనలో పేర్కొన్నరు. గత ప్రభుత్వ దుర్మార్గ పాలన వల్ల ఆగిన పోయిన రాజధాని నిర్మాణ పనులకి డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల మళ్లీ జీవం వచ్చిందన్నారు. ఐదు కోట్ల మంది ప్రజల కల సాకారం కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గ్లోబల్?సిటీగా అమరావతి అవతరించనుందని పేర్కొన్నారు.



# అమరావతి కు భారీగా తరలిన ఇబ్రహీంపట్నం ప్రజలు

**బస్సులు,కార్లు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీ**




**ఇబ్రహీంపట్నం, మే 2 (వార్తా ప్రభ ప్రతినిధి):** అమరావతి రాజధాని పనుల పునః ప్రారంభానికి మైలవరం నియోజకవర్గం నలుమూలల నుంచి శుక్రవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గం నుంచి 270 బస్సులు, కార్లు, బైక్ లపై సుమారు 15 వేల మంది మండుటెండను సైతం లెక్క చేయకుండా అమరావతికి బయలుదేరారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి 44 బస్సుల్లో టీడీపీ కార్యకర్తలు, మహిళలు, ప్రజలను తరలించారు. వీరికి భోజనం, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా మార్గమధ్యలో ఫుడ్ స్టాల్స్ కూడా ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సభకు హాజరయ్యేందుకు బస్సుల్లో వెళ్తున్న టీడీపీ కార్యకర్తలు, ప్రజలను విజయవాడ పశ్చిమ బైపాస్ వద్ద మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పలుకరించారు. ఎమ్మెల్యే ఎండలోనే నిలబడి ప్రజలతో మమేకమై మాట్లాడారు. వారికి అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఆహార పదార్థాలు, శీతల పానీయాలు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. అమరావతి పనుల పునః ప్రారంభోత్సవం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తన విజ్ఞప్తిని మన్నించి నియోజకవర్గ వ్యాప్తంగా రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభోత్సవానికి భారీగా తరలివెళ్లిన ప్రజలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవ వేడుకలు



**జగ్గయ్యపేట మే 2 (వార్తప్రభ)** పట్టణం లో భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీ రామ్ సింగ్ కుమారుడు పుట్టినరోజు సందర్భంగా జగ్గయ్యపేట లోని నిరుపేదలకు, అభాగ్యులకు అన్న వితరణ కార్యక్రమం ఘనంగా జరిగినది. 2020 సంవత్సరంలో స్థాపించిన భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ కరోనా సమయము నుండి నేటి వరకు పేద ప్రజలకు అన్నదానం, వస్త్ర దానం చేస్తూ పేదల ఆతరాభిమానాలు కలిగి వారి ఆశీర్వాదం మరియు దేవుని కృపతో ప్రతి సంవత్సరం బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేయూతనిస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ వాలంటీర్లు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయి

**విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**




**విజయవాడ పశ్చిమ మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలతో పాటు అమరావతి రైతుల కలలు నెరవేర నున్నాయని మాజీ కేంద్రమంత్రివర్యులు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూటమి సర్కారు నేతృత్వంలో రాజధాని అమరావతిని పరుగులు పెట్టించేందుకు సిద్ధమయ్యారని అన్నారు.రాజధాని అమరావతి పునః ప్రారంభానికి విచ్చేసిన సుజనా చౌదరి శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు.వైసీపీ హయాంలో రాజధాని అమరావతిని నిర్లక్ష్యం చేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ప్రధాని మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరావతి మహానగరంగా అభివృద్ధి చెంది, ప్రగతి పదంలో పరుగులు పెడుతుందని సుజనా చౌదరి ఆకాంక్షించారు.

# సిహెచ్ఓ ల సమ్మెతో గ్రామీణ ప్రాంత వైద్య సేవలకు బ్రేక్

- ఐదవ రోజుకు చేరిన సమ్మె.
- ఒంటికాళ్ల పై నిరసన తెలిపిన సిహెచ్ఓలు



**మచిలీపట్నం మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం జిల్లా కార్యాలయం ధర్నా చౌక్ లో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ ఒంటికాళ్ల పై ప్రదర్శన చేస్తూ శుక్రవారం తమ నిరసన తెలియజేసారు. గత ఐదో రోజులుగా సిహెచ్ వోలు సమ్మెను కొనసాగిస్తున్నారు.ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓలు నిరసనగా సమ్మెను కొనసాగించడంలో గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలకు బ్రేక్ పడింది. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందకపోవటంతో రోగులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నాను. మంత్రి నారా లోకేష్ గతం లో ఎన్నికల సమయం లో సిహెచ్ఓ లకు ఇచ్చిన్న హామీ నీ నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన సిహెచ్ఓ లు బంటుమిల్లి మౌనిక, తోట్లవల్లేరు సౌనిక, పెనమలూరు ఝాన్సి ,ఉప్పలూరు శివదిర్గ ,కపిలేశ్వపురం దివ్యమొవ్వ స్వీటీ,అవనిగడ్డ శిరీష ,పురిటిగడ్డ వైష్ణవి, నాగ దివ్య చిన్నపురం రమ్య, మల్లవోలు నిఖిత , తాళ్లపాలెం అన్న మణి, కృత్తివెన్ను సుహాసిని, వీరంకి లకులు పావని, తుమ్మిడి షఫీ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తలూరు అంగన్వాడీ కేంద్రంలో కిషోరి వికాసం




**చేజర్ల మే 2 (వార్తాప్రభ)**కిషోర్ వికాసం అనే కార్యక్రమం కింద 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని చిత్తలూరు అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ 11 సంవత్సరం నుండి 14 సంవత్సరంల వారిని ఒక గ్రూపుగా అలాగే 15 సంవత్సరముల నుండి 18 సంవత్సరాల వారిని ఒక గ్రూపుగా విభజించామని తెలిపారు.ఈ కార్యక్రమం ఆత్మకూరు ప్రాజెక్టు సిడిపిఓ ఆదేశానుసారం సూపర్వైజర్ సురేఖ సూచనల ప్రకారం చిత్తలూరు సచివాలయం పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఇవి ప్రతి శుక్రవారం మరియు మంగళ వారాలలో జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే కిషోర్ బాలికలకు రక్తహీనత వ్యక్తిగత పరిశుభ్రత గుట్ట గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కే అన్నపూర్ణ ఏఎన్ఎం అరుణ అంగన్వాడి కార్యకర్తలు లీలావతి సిహెచ్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి లో వైభవంగా ఆదిశంకరాచార్య జయంతి

**విజయవాడ, మే 2, (వార్తాప్రభ):** జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ప్రత్యేక పూజలు, అభిషేకములు ఘనంగా జరిగాయి.ఆలయ స్థానాచార్య వి. శివ ప్రసాదశర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు పూజా కార్యక్రమాలు మంత్రపూర్వకంగా నిర్వహించారు.

## 12 వ అంగన్వాడీ కేంద్రం లో కిశోర్ వికాసం



**పెనుగంచిప్రోలు,మే 2 (వార్తాప్రభ) :** ఐ సి డీ ఎస్ ప్రాజెక్ట్ చిల్లకల్లు సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషా రాణి ఆధ్వర్యంలో శుక్రవారం కిషోర్ వికాసం ప్రోగ్రాం పెనుగంచిప్రోలు 12వ అంగన్వాడి సెంటర్లో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కిషోర్ బాలికలు 11 టు 18 సంవత్సరాల బాలికలతో కిషోర్ వికాసం పుస్తకాల ఆవిష్కరణ పరిచయ కార్యక్రమం డాన్స్ కార్యక్రమం కిషోర్ వికాసం వీడియో పరిచయం మొదలగు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కిషోర్ బాలికలు మరియు వారి యొక్క తల్లులు పాల్గొనడం జరిగింది.

## వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ వారిచే ఐదవ (5)వ జత నేత్రాల సేకరణ



**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** స్థానిక సాయి శ్రీనివాస మెడికల్ స్టోర్స్ అధినేత మరియు కపుల్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులైన సొలసా వెంకటరత్నం మాతృమూర్తి సుమలత కుమారి (వయసు 72 సం॥) శుక్రవారం ఉదయం వృద్ధాప్యంతో స్వర్గస్తులైనారు. నేత్రదానంపై అవగాహన కలిగిన సొలస వెంకట రత్నం నేత్రదాన ప్రోత్సాహకులు మరియు జిల్లా జాయింట్ సెక్రటరీ గాదే మోహన్ బాబుకి తెలియజేయగా వారు ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ మహేష్ ద్వారా కార్నియాలను సేకరించారు. ఈ కార్నియాల ద్వారా మరో ఇరువురు కి చూపును ప్రసాదించవచ్చునని గాదె మోహన్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెదమల్లు లక్ష్మీనారాయణ గుప్తా (బాబ్జి), క్లబ్ పూర్వపు అధ్యక్షులు బచ్చు జగన్ వెంకట మురళీకృష్ణ మరియొక పూర్వపు అధ్యక్షులు కొల్లిపర వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ డైరెక్టరేట్ స్పోర్ట్స్ షూటింగ్ శిక్షణలో ఏఎన్నార్ కళాశాల ఎన్.సి.సి. క్యాడెట్స్..



**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల 8 మంది ఎన్.సి.సి. క్యాడెట్స్ 19 ఏప్రియల్ 2025 నుండి 30 ఏప్రియల్ 2025 వరకు జరిగిన ఇంటర్ డైరెక్టరేట్ స్పోర్ట్స్ షూటింగ్ ఛాంపియన్ షిప్ లో శిక్షణ పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్ తెలియజేసారు. ఐ.డి.ఎస్.ఎస్. ట్రైనింగ్ క్యాంపు, జవహర్ నవోదయ విద్యాలయ, పెద్దాపురం, కాకినాడలో జరిగిన శిక్షణా శిభిరంలో పాల్గొని షూటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. క్యాడెట్స్ చేబ్రోలు సన్నీ, ఎం.వరుణ్ కుమార్, పి.ఆదిత్య యువరాజ్, పి. వెంకట రమణ, టి. కృష్ణ ప్రసాద్, బి. మానస, కె. రాములమ్మ, షేక్. రహిమున్నిసాలకు ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకు గాను 18 ఆంధ్రా బెటాలియన్ ఎన్.సి.సి. కాకినాడ మెరిట్ సర్టిఫికేట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ శిక్షణ శిబిరములో పాల్గొనడం అభినందనీయ మని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు అన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్ .కె. ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎన్.సి.సి. అధికారి లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీం క్యాడెట్స్‌ను అభినందించారు.

## తీవ్ర గాలి దుమ్ముల వల్ల ఆందోళన లో మామిడి రైతులు...



**పెనుగంచిప్రోలు,మే 2 (వార్తాప్రభ) :** తీవ్ర గాలిదుమ్ముల వలన మామిడి తోటల్లో మామిడికాయలు రాలి ఆందోళన లో మామిడి రైతులు. పెనుగంచిప్రోలు మండలం లో గురువారం రాత్రి తీవ్ర గాలి దుమ్ముల వలన పెద్ద ఎత్తున మామిడికాయ రాలింది. గాలి దుమ్ము వలన రాలిన కోతకొచ్చిన మామిడికాయలు 75శాతం రాలి పడిపోయాయి..లక్షల్లో నష్టమొచ్చింది అంటున్న రైతులు. మమ్మల్ని ప్రభుత్వమే ఆదుకోవాలని మామిడి రైతులు, కౌలు రైతును విజ్ఞప్తి చేస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడుగా ఎంపికైన దొడ్డా అమరయ్య యాదవ్ కు నియామక పత్రం అందచేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంగం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ మరియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బత్తుల ఉమామహేశ్వరరావు యాదవ్ తదితరులు

**-నరసరావుపేట,మే 2 (వార్తాప్రభ) :**

# ఎమ్మెల్యే రాము నాయకత్వంలో.. ప్రధాని మోడీ సభకు భారీగా తరలిన కూటమి శ్రేణులు, ప్రజలు..

● పలుచోట్ల జెండాలు ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..

● ప్రజలతో కలిసి బస్సులో ప్రధాని సభాస్థలకి బయలుదేరిన ఎమ్మెల్యే రాము..






**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించనున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు గుడివాడ నియోజకవర్గం నుండి పదివేల మంది కూటమి శ్రేణులు.. ప్రజలు పాల్గొంటున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో బస్సుల ర్యాలీలను కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ప్రధాని మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడం శుభసూచకమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ఇంత గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం రావడం సంతోషకరమన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. అనంతరం ప్రజలు కూటమి నాయకులతో కలిసి బస్సులోనే ప్రధాని మోడీ బహిరంగ సభకు ఎమ్మెల్యే రాము బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యలో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే రాము బస్సులోనే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎక్స్ పి సి చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి, చేకూరు జగన్మోహన్రావు, కొడాలి రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వాకర్స్ దినోత్సవం..

● మహిళల నడక పోటీల విజేతలను సత్కరించి మెమోంటోలు ప్రధానం..

**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ వాకర్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక రావి శోభనాద్రి పార్క్ (రాజేంద్రనగర్) నందు తారకరామా వాకర్స్ క్లబ్, తెలుగు మహిళా వాకర్స్ క్లబ్, రాజేంద్రనగర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన (50–60) ల మధ్య మహిళల నడక పోటీల లో విజేతలు ప్రధమ బహుమతి ఎం ప్రియాంక, ద్వితీయ బహుమతి ఎస్ మంజుల దేవి, తృతీయ బహుమతి కే బిందు మాధవి, కన్సోలేషన్ బహుమతి నందమూరి పద్మజ లు గెలుపొందారు. వారిని క్లబ్ అధ్యక్షుడు మెరుగుమాల బ్రహ్మయ్య, శ్రీమతి యార్లగడ్డ సుధారాణి, శ్రీమతి పెనుగొండ లక్ష్మి లు విజేతలను ఘనంగా దుశ్శాలువాతో సత్కరించి మెమెంటోలు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా వాకర్స్ జిల్లా 204 ప్రధాన కార్యదర్శి చిన్నం గంగాధర రావు విచ్చేసి వాకర్స్ సభ్యుల మధ్య ఉత్సుకత ను పెంచేందుకు దోహదపడే నడక పోటీలను జిల్లాలోని ఇతర క్లబ్ సభ్యులు అందరూ జరపాలని కోరారు. ఈ సందర్భంగా తారకరామా వాకర్స్ క్లబ్ ఫౌండర్ మరియు డిస్టిక్ చైర్ పర్సన్ దండమూడి సీతారామస్వామి మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం గురించి విశదీకరించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్ఓ మహంకాళి వీర శేఖర్, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, పి నాంచారయ్య, మట్టపల్లి బలరాం, తమ్మినేని రామ్మోహనరావు, సి.హెఫ్. సుబ్రమణ్యం, పిల్లి సునీత, వీరమాచినేని శైలజ, చల్లా ఈశ్వరి దేవి, గుళ్ళపల్లి శైలజ తదితర వాకర్స్ సభ్యులు పాల్గొన్నారని కార్యదర్శి బచ్చు రాధాకృష్ణ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అండగా ఉంటా : ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

రికార్డు సృష్టించేలా ఏపీలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందని ఇదే వేగం కొనసాగాలని ఆకాంక్షించారు. చివరగా భారత్ మాతాకీ జై.. వందేమాతరం అంటూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు. ఈసమావేశంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్,నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్,భూపతిరాజు శ్రీనివాస వర్మ,ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రులు నారా లోకేష్,పి.నారాయణ, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, తాడికొండ ఎంఎల్ఏ టి.శ్రావణ్ కుమార్,సిఎస్ కె.విజయానంద్,డిజిపి హరీశ్ కుమార్ గుప్త,పలువురు రాష్ట్ర మంత్రులు,ఎంపి,ఎంఎల్సి, ఎంఎల్ఏలు,అధికారులు, రాజధాని సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి పునర్నిర్మాణ సభకు తరలి వెళ్లిన కూటమి నాయకులు.....



**కృత్తివెన్ను, మే 2 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు కృత్తివెన్ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ ఒడుగు తులసిరావు పర్యవేక్షణలో లక్ష్మీపురం గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పులగం చిన్నబ్బులు ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని అమరావతి పునః ప్రారంభోత్సవానికి వెళుతున్న బస్సు కు జెండా ఊపి బస్సులో బయలుదేరిన లక్ష్మీపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులగం చిన్నబ్బులు లక్ష్మీపురం గ్రామ జనసేనపార్టీ అధ్యక్షులు పులగం శ్రీను లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ రావూరి తాతాజీ కృత్తివెన్ను మండలం జనసేన పార్టీ కార్యదర్శులు కొప్పినేని ఆదిశేషు కాజా వీర మణికంఠ మరియు దాసరి సుబ్రహ్మణ్యం దాసి జేమ్స్ తదితర కూటమి నాయకులు లక్ష్మీపురం గ్రామ ప్రజలు బయలుదేరి వెళ్లారు...

## హనుమాన్ దేవాలయం మాజీ సభ్యులు కాకరాల బాబూరావు మరణం



**హనుమాన్ జంక్షన్,మే 2 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం మాజీ సభ్యులు కాకరాల బాబూరావు ( 85 ) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించారు, ఈయనకు భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈయన మనవడు, ఎన్జీ ఫీడ్స్అధినేత నెక్కలపూడి హరికిరణ్ విదేశాల్లో ఉన్నందున శనివారం ఉదయం స్వగ్రామమైన గోగుంట గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అమరావతి తరలివెళ్లిన కూటమి శ్రేణులు



**పెడన,మే 2 (వార్తాప్రభ) :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగే రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి పెడన నియోజకవర్గం నుండి అమరావతికి కూటమి నాయకులు కార్యకర్తలు శుక్రవారం ఉదయం బయలుదేరు వెళ్లారు. ఇందుకోసం నియోజకవర్గ మొత్తం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు ఈ బస్సులను జెండా ఊపి పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శలపాటి ప్రసాద్ ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. అలాగే వెలుగు సిబ్బంది కూడా అమరావతి తరలి వెళ్లారు అలాగే పెడన పట్టణం నుంచి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య నేతృత్వంలో కూడా వాహనాలు తరలి వెళ్లాయి.

## అమరావతి కేవలం నగరమే కాదు ఐదు కోట్లమంది సెంటిమెంట్: సీఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

పూర్తవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

**'అమరావతినే కాదు అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తాం..** ఏపీలో నదుల అనుసంధానం పూర్తిచేస్తాం. భోగాపురం ఎయిర్‌పోర్టు వచ్చే ఏడాదికి పూర్తిచేస్తాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చినందుకు మోదీకి ధన్యవాదాలు. రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్ రాబోతున్నాయి. తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. కడపలో స్టీల్‌ప్లాంట్, రామాయపట్నంలో పోర్టు వస్తాయి. ఓర్వకల్లు నోడ్ డ్రోన్ హబ్‌గా మారుతోంది. సాంకేతికతను మోదీ అర్థం చేసుకున్నట్లు మరెవరూ అర్థం చేసుకోలేరు. జూన్ 21న విశాఖలో యోగా డేకు ప్రధానిని ఆహ్వానిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.




ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు గ్రామం నుంచి అమరావతి పునః ప్రారంభం మహోత్సవ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లిన ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు అభిమానులు.స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సారధ్యంలో మండల పార్టీ అధ్యక్షుడు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), మండల ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్,అంకెం సురేష్,ఉయ్యూరు వెంకట నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) జండా ఊపి ప్రారంభించారు.వీరితోపాటు పజ్జూరు విజయ్,బడుగు రమేష్,బేతపూడి చిన నర్సయ్య, పటాపంచల నరసింహారావు,వెంకటస్వామి, పజ్జూరు శ్రీనివాసరావు, చంద్రశేఖర్, రమణ తదితరులు బస్సులను ప్రారంభించిన వారిలో ఉన్నారు పాల్గొన్నారు.

**-జి.కొండూరు,మే 2 (వార్తాప్రభ) :**

## అమ్మవారి దేవస్థానంలో చందనోత్సవ వేడుకలు



**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** పవిత్ర వైశాఖమాసం పురస్కరించుకుని గుడివాడ నాగవరప్పాడులో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో చందనోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో శ్రీ చందన అలంకారంతో దర్శన మిచ్చిన అమ్మవారినీ పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. లోక కళ్యాణార్థం దేవస్థానంలో చందనోత్సవ పూజలు.. యావత్ ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని దేవస్థానంలో వేడుకలు నిర్వహించినట్లు వేదపండితులు కొమాండూరి ఫణీంద్ర ఆచార్య తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ మాగంటి వెంకట కృష్ణమూర్తి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నదానం..



**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ వ్యవస్థాపక అధ్యక్షులు వాకర్స్ జిల్లా 204 ఎలెక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు తల్లిదండ్రుల నాలుగవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం మరియు రాత్రికి మందపాడు నైట్ షెల్టర్ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, పూర్వ గవర్నర్ బొగ్గవరపు తిరుపతయ్య, డైట్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎంవిజి ఆంజనేయులు, బొప్పన కుటుంబరావు, లింగం చిట్టిబాబు, పొన్నూరు సత్యనారాయణ, మున్నలూరి రామకృష్ణ, కొమరోలు రామకృష్ణ, మేక లక్ష్మణరావు, కూరాకుల విష్ణు కందిపల్లి సూర్యనారాయణ, అర్జా ప్రసాద్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ కార్యక్రమం

**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** స్థానిక కే. బి. ఆర్. గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న స్కిల్ హబ్ లో ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్ అనే కోర్సును రెండు నెలలపాటు ఉచిత శిక్షణా తరగతులు అందిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాధికారి డా పి.నరేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్స్ లో జాయిన్ అవ్వడానికి విద్యార్హత పదవ తరగతి/ఆపైన ఉండాలి. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్/ కన్వీనర్ ఎల్. గౌరీ మణి తెలియపరచారు. సందేహాల నివృత్తి కోసం 9848819682, 9666654641 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరం



**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో జిల్లా గ్రంధాలయ సంస్థ గ్రేడ్ 3 గ్రంధాలయం నందు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరము (సమ్మర్ క్యాంపు)లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శుక్రవారం నిర్వహించిన స్టోరీ టెల్లింగ్ అండ్ స్టోరీ లిజనింగ్ స్కిల్స్ లో భాగంగా ఆసక్తిగా చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంధాలయ నిర్వాహకులు జి. రత్నచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు రోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం, గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్ తదితర వాటిని నేర్చుకోవాలనీ కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా గ్రంధాలయంలో నిర్వహించే శిక్షణా కార్యక్రమాలకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న పిలుపే ఒక ప్రభంజనం



**విస్సన్నపేట,మే 2 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో చంద్రన్న పిలుపుమేరకు ఒక ప్రభంజనం వలె అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపనల ఉత్సవ మహోత్సవ సంబరాల కార్యక్రమానికి వేలాదిమంది తరలి వెళ్లడం జరిగింది తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ కూటమి ప్రజా ప్రతినిధులు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గౌరవ సూచికంగా స్వాగతం పలికేందుకు తిరువూరు నియోజకవర్గ శ్రేణులు ముందు వరసలో ఉండటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు

# చంద్రబాబుపై కక్షతో అమరావతిని చంపాలని చూశారు..

- ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్కకాదు. ● ఇక మనకు తిరుగులేదు...అమరావతి అన్ స్టాపబుల్!
- ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రతికోరికను మోడీజీ తీరుస్తున్నారు. ● కులగణనతో వెనుకబడిన వర్గాల దశాబ్ధాల కల సాకారం.
- నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం. ● అమరావతి రీస్టార్ట్ సభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్.



**అమరావతి,మే 2 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో 2019–24 నడుమ విధ్వంస పాలన నడిచింది, చంద్రబాబు గారిపై వ్యక్తిగత కక్షతో అమరావతిని చంపాలని చూశారు, ఒక్క ఇటుక పెట్టకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్ల కాలం గడిపేసారని రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. అమరావతి పనుల పునః ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... 8 ఏళ్ల పిల్లాడి దగ్గర నుండి 80 ఏళ్ళ వృద్ధుల వరకూ జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు అనాడు రైతులకు సంకెళు వేసారు, అమరావతి ఉద్యమంలో పాల్గొన్నందుకు మహిళా రైతుల్ని పోలీసుల బూటు కాలితో తన్నించారు. 1631 రోజుల పాటు అమరావతి ఉద్యమం కొనసాగింది. 270 మంది రైతులు చనిపోయారు. 3 వేల మంది పై అక్రమ కేసులు పెట్టారు. ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాన్ని మాత్రం ఆపలేకపోయారు. ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెంచుకున్న పెరటి మొక్క కాదు... జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. అమరావతికి శంకుస్థాపన చేసింది మన ప్రధాని నమో. ఆయన శంకుస్థాపన చేసిన దానిని ఆపే దమ్ము ఎవడికీ లేదు. 1631 రోజులు పోరాడి అమరావతిని సాధించుకున్న రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

**వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ ఖాయం!** పాకిస్థాన్ గీత దాటిందిం అమాయకుల్ని చంపి చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు, వంద పాకిస్థాన్లు వచ్చినా భారతదేశం నేల పై మొలిచిన గడ్డి కూడా పీక లేరు. వంద పాకిస్తాన్లకు సమాధానం చెప్పే ఒక మిసైల్ మన దగ్గర ఉంది. ఆ మిసైల్ పేరు నరేంద్ర మోదీ. సింహం ముందు ఆటలు ఆడకూడదు. మన సింహం నమో కొట్టే దెబ్బకు వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ అని రావడం ఖాయం. పాకిస్థాన్ ఆర్మీ లో పనిచేసే వారు సెలవు పెట్టి పారిపోతున్నారు, కొంత మంది రాజీనామా చేస్తున్నారు...దటీజ్ నరేంద్ర మోదీ. నమో కొట్టే దెబ్బకి పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం. పాకిస్థాన్‌కు ధీటుగా సమాధానం ఇవ్వడానికి దేశం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అండగా నిలుస్తుంది.పహాల్గామ్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తున్నాను. ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు దేశం అండగా ఉంటుంది.

**కులగణన సంచలనాత్మక నిర్ణయం..** కేంద్రం కుల గణన చేయాలని తీసుకున్ నిర్ణయం ఒక సంచలనం. ఇతరులు దశాబ్దాలుగా సంకోచించిన ఒక కీలక అంశంపై మోడీ జీ ధైర్యంగా నిర్ణయం తీసుకుని చరిత్రను తిరిగి రాశారు. అణగారిన వర్గాలకు సాధికారత కల్పించాలనే నిబద్ధతకు లోబడి మోడీ జీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. వెనుకబడిన వర్గాల సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాలకు ఈ నిర్ణయం పరిష్కారం చూపుతుంది.

**జెట్ స్పీడ్ తో అభివృద్ధి వికేంద్రీకరణ..** ప్రధాని నరేంద్ర మోదీ గారి చేతుల మీదుగా అమరావతి పనులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఇక మనకు తిరుగులేదు, అమరావతి అన్స్టాపబుల్. అభివృద్ధి వికేంద్రీకరణ జెట్ స్పీడ్ తో జరగబోతుంది. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, భోగాపురం ఎయిర్పోర్ట్, ప్రకాశం జిల్లా లో సిబిజి ప్లాంట్స్ ...ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి అన్ని రకాలుగా ప్రధాని నరేంద్ర మోదీ సహకారం అందిస్తున్నారు. మనం గతాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలి. 2014లో కట్టుబట్టలతో మనల్ని బయటకు గెంటేసారు. ఎక్కడి నుండి పరిపాలన ప్రారంభించాలో తెలియని పరిస్థితి. చంద్రబాబు గారికి సంక్షోభాలు కొత్త కాదు. ఒక పక్క సంక్షేమం – మరో పక్క అభివృద్ధి చేసి చూపించారు. అందరూ ఆమోదం తెలిపిన తరువాతే అమరావతిని రాజధానిగా ప్రకటించారు. రైతుల త్యాగంతో అమరావతి ఏర్పడింది. ఒకే రాజధాని – అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాతో పనిచేసాం. రాయలసీమను ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ హబ్ గా తయారు చేసాం, గోదావరి జిల్లాల్లో ఆక్వా ను ప్రోత్సహించాం, ఉత్తరాంధ్రలో ఫార్మా, ఐటీ కంపెనీలను తీసుకొచ్చాం.

**ఇప్పుడు ఎపిలో డబుల్ ఇంజన్ సర్కార్..** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీకి ఆంధ్రప్రదేశ్ అన్నా, అమరావతి అన్నా ఎంతో ప్రేమ. ఇప్పుడు ఆయన ఢిల్లీ లో ఎంత బిజీగా ఉన్నారో మన అందరికీ తెలుసు. అయినా ఈ కార్యక్రమానికి వచ్చారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయేకి 94 శాతం సీట్లు ఇచ్చారు . మన ప్రధాని నరేంద్ర మోదీజీ ఆంధ్రప్రదేశ్ కోరిన ప్రతి కోరికను తీరుస్తున్నారు. గతంలో విశాఖపట్నం వచ్చి రైల్వే జోన్, ఎన్టీపీసి గ్రీన్, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కు శంకుస్థాపన చేసారు. విశాఖ ఉక్కును కాపాడారు. ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా పనులు తిరిగి ప్రారంభిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది. రెండూ పవర్ ఫుల్ ఇంజిన్లు. ఒక పక్క పవర్ ఫుల్ ఇంజిన్ నమో, మరో పక్క మన చంద్రబాబు గారు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారు మన చంద్రబాబు, పవనన్న. ఇక మనకు తిరుగు లేదు.

**20లక్షల ఉద్యోగాల కల్పనదిశగా అడుగులు..** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే 8 లక్షల కోట్ల పెట్టుబడులు వాటి ద్వారా 5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం. 16,347 పోస్టులతో మెగా డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చాం. 1,85,000 కోట్లు పెట్టుబడి, 57 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ విశాఖపట్నం రాబోతుంది. 1,36,000 కోట్లు పెట్టుబడి, 55 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఆర్సెల్లార్ మిట్టల్ అనకాపల్లి కి రాబోతుంది. 97,000 కోట్లు పెట్టుబడి, 3 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బిపిసిఎల్ రామాయపట్నం కి రాబోతుంది. తిరుపతి జిల్లా కు ఎల్జీ ఎలక్ట్రానిక్స్, కర్నూలు, కడప, అనంతపురం కు రెన్యూవబుల్ ఎనర్జీ, ప్రకాశం కు రిలయన్స్ సిబిజి. ఉత్తరాంధ్ర కు ఫార్మా, ఐటి ఇలా అన్ని జిల్లాలను అభివృద్ధి చేయబోతున్నాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికిన ప్రజా,అధికార, రాజకీయ ప్రముఖులు







**గన్నవరం,మే 2 (వార్తాప్రభ) :** నేడు అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం సందర్భంగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రజా ప్రతినిధులు, ఇతర రాజకీయ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మధ్యాహ్నం 02:50 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న భారత ప్రధానికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కొణిదల నాగబాబు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, కైకలూరు నియోజకవర్గం శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు, ఉత్తర విశాఖపట్నం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్ ఆదినారాయణ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ అభిషేక్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికారు.

# జిల్లా ఆడిట్ అధికారిని నియమించాలి...
## అవినీతిని అరికట్టాలి..

**భీమవరం, మే 2 (వార్తాప్రభ) :** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం జిల్లా ఆడిట్ శాఖకు ఇంతవరకు జిల్లా అధికారిని నియమించలేదు. జిల్లాల పునర్విభజన జరిగిన తర్వాత జిల్లా ఇంచార్జీగా పని చేసిన జిల్లా ఆడిట్ అధికారి ట్రాన్సుర్లో వెళ్లిన తరువాత ఇంత వరకు పశ్చిమ గోదావరి జిల్లాకు అర్హత మరియు నిభంధనల ప్రకారము జిల్లా అధికారిని నియమించకపోవడం వల్ల పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. జిల్లాల పునర్విభజన జరిగిన తర్వాత 2024లో ఖాళీ అయినటువంటి జిల్లా అధికారి పోస్టులో నిబంధనలకు విరుద్ధంగా అప్పటి (2024) ఏలూరు జిల్లా ఆడిట్ అధికారిని భీమవరంకు జిల్లా ఇంచార్జ్గా నియమించారు. అయితే నిబంధనల ప్రకారం భీమవరంలో పనిచేయుచున్న సీనియర్ ఏఏవో ని ఇంచార్జ్గా నియమించవచ్చు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏలూరు జిల్లా అధికారి వారిని జిల్లా ఇంచార్జ్గా బాధ్యతలు అప్పగించారు. వాస్తవంగా ఆ పోస్టునకు సీనియర్ ఆడిటర్ నుండి ఏఏఓగా ఒక మహిళకు ప్రమోషన్ ఇచ్చి భీమవరంలో నియమించారు. ఆమెకు 2024లో ప్రమోషన్ రావాల్సి ఉండగా ఆమెకు ప్రమోషన్ కొత్త కాలం నిలిపివేసి ఏలూరు జిల్లా ఆడిట్ అధికారిని ఇంచార్జ్గా నియమించడం పై పలు విమర్శలు వినవస్తున్నాయి. మరియు ఏలూరు జిల్లా ఆడిట్ అధికారిని ఇంచార్జ్గా నియమించుటవలన పదోన్నతి పై వచ్చిన మహిళా ఉద్యోగినికి గత నాలుగు నెలలుగా జీత భత్యములు లేక ఇబ్బందులు ఎదురుకొనుచున్నారు అని కూడా తెలియవచ్చినది. ఇప్పటికీ కూడా ఏలూరు జిల్లా ఆడిట్ అధికారి గా ఉన్న వారే పశ్చిమ గోదావరి, భీమవరం జిల్లాకు పోస్టు లేనప్పటికి ఇంచార్జ్గా కొనసాగుతున్నారు. దీనిపై ఉన్నత ఆడిట్ అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించకుండా తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయి. ప్రస్తుతం ఏలూరు జిల్లా ఆడిట్ అధికారిగా ఉన్న అధికారి గత 17 సంవత్సరాలుగా ప్రభుత్వ బదిలీల సమయంలో ఆయన పలుకుబడిని ఉపయోగిస్తూ ఏలూరు జిల్లా నందు కొనసాగుతున్నారు. అంటే ఆ అధికారి పవర్ ఎటువంటిదో ఉన్నతాధికారులకు ఆయన ఎంత ముఖ్యులో అర్థం చేసుకోవచ్చు. రిటైర్డ్ అయిన వారికి మూడు నాలుగు నెలల నుంచి పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారు. పదవీ విరమణ పొందిన వారికి ఫైళ్లను ఆ జిల్లా అధికారి ఖజానా అధికారులకు పంపిన ఏలూరు జిల్లా అధికారి సంతకాలు చెల్లవు అని వెనక్కి తిప్పి పంపుతున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావలసినవి రాక దానివల్ల నష్టపోయే పరిస్థితి ఏర్పడటం వల్ల వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మంత్రి వాస్తవాలు తెలుసుకొని పశ్చిమగోదావరి జిల్లాకు జిల్లా బైఫర్గేషన్ నిబంధనల ప్రకారం జిల్లా ఆడిట్ అధికారిని నియమించాలి. అలాగే ప్రమోషన్లు ఇవ్వవలసిన వారికి ఇచ్చి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ప్రధాన మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి

(మొదటి పేజీ తరువాయి)



ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ పీక్కి నాగేంద్ర, బిజెపి మాజీ విస్తారక్ పొనంగి సంతోష్ పవన్, కొవ్వూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మాట్లా వీరాంజనేయులు, బిజెపి సీనియర్ కార్యకర్త పెనుమాక శేషగిరిరావు, పశ్చిమగోదావరి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ ఐ శ్రీదేవి, పశ్చిమగోదావరి జిల్లా జనరల్ సెక్రెటరీ పులపర్తి వెంకటేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీలు అల్లూరి సాయి దుర్గరాజు, కోమటి రవికుమార్, జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్ కిషోర్, బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీలు నగరపాటి వెంకట సత్యనారాయణ, కోటప్రోలు నాగ వెంకట కృష్ణారావు, నడపన ధన భాస్కరరావు, కట్ట సత్యనారాయణ ప్రధానమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు. భారత ప్రధానమంత్రికి వీడ్కోలు పలికిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.

# మోడీ పర్యటనకు కుంటముక్కల నుంచి తరలి వెళ్లిన తెదేపా శ్రేణులు



**జి.కొండూరు,మే 2 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామం నుంచి టీడీపీ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో గురువారం ఉదయం తరలి వెళ్లారు. అమరావతి పున:ప్రారంభ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్న పిఎం నరేంద్ర మోడీ పర్యటనకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో కుంటముక్కల గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు బస్సుల్లో బయలుదేరి వెళ్లినగా ఈ బస్సులను మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వర ప్రసాద్ సుఖవాసి శ్రీహరి, ఎంపీటీసీ సంధి పాము జయలక్ష్మి, లంక నాగేశ్వరరావు,మనం నాగేశ్వర రావు, గోళ్ళ శ్రీనివాసరావు, తదితరులు జెండా ఊపి ప్రారంభించారు.

# నందిగామలో వివాహిత దారుణ హత్య

- మృతురాలి శరీరంపై 20కి పైగా కత్తిపోట్లు ఉన్నట్టుగా గుర్తించిన వైద్యులు
- పరారీలో ఉన్న నిందితుడు ● సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టిన పోలీసులు





**నందిగామ,మే 2 (వార్తాప్రభ) :** వివాహిత మల్లెల దుర్గాప్రవంతి (38) పై వ్యక్తి కత్తితో విచక్షణరహితంగా దాడి చేసి హతమార్చాడు.స్థానిక రైతుపేట ఎన్ఎస్పీ కాల్వ కట్ట వద్ద ఆమె అద్దెకు ఉంటోంది.పోలీసులు, స్థానికులు, హతురాలు దుర్గా తెలిపిన వివరాల ప్రకారం కుమారుడు ఆసీస్ తో కలిసి ఆమె కోదాడ వెళ్లి గురువారం రాత్రి వచ్చింది.తల్లిని ఇంటి వద్ద దింపేసి ఆసిస్ బయటికి వెళ్లాడు.అదే సమయంలో ఆమెకు తెలిసిన స్థానిక బీసీకాలనీకి చెందిన పెద్దబాబు అనే వ్యక్తి వచ్చి ఆమెతో వాగ్వాదానికి దిగాడు.దీంతో ఆమె వెంటనే కుమారుడికి ఫోన్ చేసి పెద్దబాబు అంకుల్ వచ్చి గొడవ చేస్తున్నాడని, అత్యవసరంగా రావాలని కోరింది.ఇంతలో ఆమెను ఇంట్లో నుంచి బయటికి తీసుకొచ్చి పెద్దబాబు కత్తితో విచక్షణారహితంగా కత్తితోదాడి చేశాడు. కుమారుడు వచ్చి దగ్గరికి వెళ్లేందుకు ప్రయత్నిం చగా కత్తి చూపించి బెదిరించి నిందితుడుపరారయ్యాడు. అనంతరం తీవ్రగాయాలైన దుర్గాప్రవంతిని స్థానిక ప్రభుత్వ వైద్యశా లలో చేర్పించారు. ఆమె శరీరంపై 20 చోట్ల కత్తి పోటు గాయాలున్నాయని వైద్యులు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు.అక్కడ ఓ ప్రైవేటు ఆస్పత్రి సమీ పంలో మృతి చెందినట్లు ఎస్సై అభిమన్యు తెలిపారు.ఎస్సై సంఘటనా స్థలాన్ని పరిశీ లించి దర్యాప్తు చేస్తున్నారు.హత్యకు కార ణాలు ఇంకా తెలియరాలేదు. సంఘటనా స్థలంలోని సీసీ కెమెరాల పుటేజీని పరిశీస్తు న్నామని పోలీసులు తెలిపారు.

# సంస్థా 'గతమేనా'.. !
## రాష్ట్రంలోని మూడు పార్టీల్లో అదే పరిస్థితి'

- మూడు పార్టీల్లో అదే పరిస్థితి ● మండల, జిల్లా, రాష్ట్ర కార్యవర్గాల్లేవ్ ● స్థానిక సంస్థలపై ఎన్నికలపై కొనసాగుతున్న సైలెన్స్
- నిలిచిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ● పీసీసీకి చీఫ్ మాత్రమే కార్యవర్గమే లేదు ● బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక ఇంకా జరగనే లేదు

**హైదరాబాద్,మే 2 (వార్తాప్రభ) :** అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి 17 నెలలు కావస్తున్నా.. పార్టీలు సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టడం లేదు. రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు ఇదే పరిస్థితిలో ఉన్నాయి. త్వరలో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, పురపాలక సంఘాలు, సహకార ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మూడు ప్రధాన పార్టీలు సంస్థాగత నిర్మాణం పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే ఈ దిశగా కనీసం ఏర్పాట్లు జరగడం లేదని ఆయా పార్టీల కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకులు అంటున్నారు.

బీఆర్ఎస్ కార్యవర్గానికి ఎనిమిదేండ్లు : పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఇప్పటి వరకు సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించలేదు. 2017లో పార్టీ అధిష్టానం అప్పటి టీఆర్ఎస్ ప్లీనరీలో ప్రకటించిన కార్యవర్గమే ఇప్పటికీ కొనసాగుతున్నది. పార్టీ బీఆర్ఎస్గా మారినప్పటికీ కొత్త కార్యవర్గాన్ని ఇంతవరకూ ప్రకటించలేదు. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్?గా ఉన్న కేటీఆర్.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారు. కానీ నో చేంజ్. చివరిసారిగా బీఆర్ఎస్ పార్టీ 2021 సెప్టెంబర్ 2న సంస్థాగత కమిటీలు వేసింది. సెప్టెంబర్ 2 నుంచి 12వ తేదీ వరకూ 15 మంది సభ్యులతో కూడిన గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. గ్రామాల్లోని విద్యార్థి, యువజన, మహిళ, కార్మిక తదితర పార్టీకి అనుబంధాలైన 14 సంఘాలను నియమించింది. అదేనెల 13 నుంచి 20వ తేదీ వరకు మండల స్థాయిలో కమిటీలను వేసింది. 2022 జనవరి 26న పార్టీ అధ్యక్షుడి హోదాలో కేసీఆర్ జిల్లా అధ్యక్షులను ప్రకటించారు. పాత కమిటీలన్నీ రద్దయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు కార్యవర్గాలను, అనుబంధ కమిటీలను నియమించలేదు. 2023 డిసెంబర్ లో ఎన్నికలు జరగడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బీఆర్ఎస్ పదవుల్లో ఉన్న చాలా మంది పార్టీ మారారు. వారి స్థానంలో కొత్తవారి నియామకం జరగలేదు.

**20లోగా డీసీసీలు.. తర్వాతే మండలాలకు..:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర కార్యవర్గం లేకపోవడం గమనార్హం. పీసీసీ చీఫ్?గా ఇటీవలే బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. పీసీసీ కార్యవర్గ కూర్పుపై ఏఐసీసీలోనూ చర్చ జరుగుతోంది. సామాజిక సమీకరణాలు, సీనియార్టీ ప్రాతిపదికన నియమకాలు జరిగే అవకాశాలున్నాయనే చర్చ జరుగుతోంది. దీనికి తోడు అనుబంధ సంఘాల నియామకం చేపట్టాల్సి ఉంటుంది. ఇదే క్రమంలో డీసీసీ అధ్యక్షుల నియామకం జరగాలి. పీసీసీకి రాష్ట్ర వ్యాప్తంగా 35 డీసీసీలు ఉన్నాయి. ఈ 35 జిల్లాలకు పీసీసీ అబ్జార్వర్ల నియామకం పూర్తయింది. మే 20 లోగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తి కావాలని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఇటీవలే గాంధీ భవన్?లో జరిగిన మీటింగ్?లో క్లారిటీ ఇచ్చారు. డీసీసీ అధ్యక్ష పదవుల కోసం జిల్లాకు మూడు పేర్లతో ప్యానెల్ తయారు చేయాలని, ఆ మూడు పేర్లపై స్థానిక నాయకుల నుంచి అభిప్రాయసేకరణ జరిపి, ఎవరికి ఎక్కువ మొగ్గు కనిపిస్తే వారిని డీసీసీ అధ్యక్షులుగా నియమించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఆ తర్వాత మండల, బ్లాక్, గ్రామ కమిటీలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూఐ, ఇతర అనుబంధ సంఘాలకు బాధ్యలను నియమించే అవకాశం ఉంది.

**కమలంలో వీడని సస్పెన్స్ :** బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. కేరళ, తమిళనాడు రాష్ట్రాల చీఫ్?ల నియామకం ఇప్పటికే పూర్తయింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల నియామకం చేపట్టాల్సి ఉంది. తెలంగాణలో బీజేపీకి సంస్థాగతంగా 38 జిల్లాలున్నాయి. అందులో 36 జిల్లాల అధ్యక్షుల నియామకాలు పూర్తయ్యాయి. కేవలం కరీంనగర్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల అధ్యక్షుల నియామకం పెండింగ్?లో ఉంది. ఈ నియామకాల్లోనూ అసంతృప్తి నెలకొంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ దీనిపై చేసిన వ్యాఖ్యలు పెను దుమారమే రేపాయి. ఇదిలా ఉండగా మండలాల అధ్యక్షులు, కార్యదర్శుల నియాకం పూర్తయినా పూర్తి స్థాయి కార్యవర్గాలు ఏర్పాటు కాలేదు. గ్రామ కమిటీల ఏర్పాటు కూడా జరగలేదు.

# దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహిస్తాం : ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. క్వాంటం, క్లాసికల్ సిస్టమ్‌లను కలిపిన హైబ్రిడ్ కంప్యూటింగ్ ద్వారా జీవశాస్త్రం, మెటీరియల్స్, క్రిప్టోగ్రఫీ వంటి రంగాల్లో విప్లవాత్మక ఫలితాలు సాధించవచ్చని ఇది ఒక కీలక ఘట్టమని టీసీఎస్ సీటీవో డాక్టర్ హారిక్ విన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్ తొలిసారి రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు బీజం వేసిందని టీసీఎస్ ప్రతినిధులు వి. రాజన్న, సి.వి. శ్రీధర్ గుర్తు చేశారు. క్వాంటం వ్యాలీ ద్వారా పరిశోధన, అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు. నెట్‌వర్క్ ద్వారా 17 రాష్ట్రాల్లో 43 కేంద్రాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుతుందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది రెండో క్వాంటం విప్లవమని, ఈవీ బ్యాటరీల నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు దీని ఉపయోగాలు విస్తృతంగా ఉంటాయని ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ అన్నారు. తాజా ఒప్పందంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడినట్టయ్యింది. క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలకు ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ కేంద్రంగా మార్చడం ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188